ప్రారంభానికి సిద్ధంగా ఉన్న

## వన్‌టౌన్ పోలీస్ స్టేషన్, పోలీస్ గెస్ట్‌హౌస్



16వ పేజీలో...


# కరీంనగర్ వార్త



ఆదివారం 9, అక్టోబర్ 2022 | 16 పేజీలు


# శిథిలావస్థలో 104 వాహనాలు





**దసరాకి జీతాలు లేక వెతలు**

**104 ఉద్యోగుల పరిస్థితి అగమ్యగోచరం**

**సిరిసిల్ల, ప్రభాతవార్త :** గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు వైద్యం, మందులు అందించిన 104 వాహనాల సేవలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 6 నెలల క్రితం నిలిపివేసింది. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సుమారు 200 వాహనాల్లో కొన్ని చిన్న చిన్న మరమ్మత్తులతో రద్దుకు ముందే మూలనపడగా, మిగతావి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయాలకు పరిమితమయి శిథిలావస్థకు చేరుతున్నాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రారంభించిన ఈ అంబులెన్స్‌లు దాదాపు 15 ఏళ్ల పాటు సేవలందించి కనుమరుగయ్యాయి. ప్రస్తుతం పల్లె, బస్తీ దవాఖానాలు, అందుబాటులోకి తీసుకు వస్తుండడంతో ఈ వాహన సేవలను రద్దుచేసినట్లు ప్రభుత్వం చెబుతోంది. రాజన్న సిరిసిల్ల జిల్లాలో 104 వాహనాలు నాలుగు ఉన్నాయి. ఉద్యోగులు 15 మంది సిబ్బందిని జిల్లాలోని వైద్య ఆరోగ్యశాఖ పలు సేవలకు ఉపయోగించుకుంటుంది. కొరత ఉన్న ప్రాథమిక హెల్త్ సెంటర్లలో, తెలంగాణ డయాగ్నోస్టిక్ సెంటర్లో వీరిని సర్దుబాటు చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో హెచ్ఎంఆర్ఐ ఏజెన్సీ రాష్ట్ర వ్యాప్తంగా వాహనాల నిర్వహణ, మందులు, ఉద్యోగుల జీతాలు ఇచ్చేవారు. అప్పుడు పల్లెల్లో వైద్యం కోసం వెళ్తే (డిఏ)డైట్ అలవెన్స్ రూ.70 రూపాయలు ఇచ్చేవారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ వాహనాలకు సంబంధించిన ఉద్యోగులు 1101 మంది ఉన్నారు. ఇంతకు ముందు వరకు 104 సిబ్బందికి సంబంధించిన ప్రత్యేక నిధులు కేటాయిస్తూ ఏజెన్సీల ద్వారా వీరికి జీతాలు ఇచ్చేవారు.

2వపేజీలో...

## గనుల ఉత్పత్తి లక్ష్యాల నిర్ణయం కోసం కమిటీల పర్యటన



16లో..

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** 2023-24 ఆర్థిక సంవత్సరానికి ఆర్జీ 2 గనుల ఉత్పత్తి లక్ష్యాల నిర్ణయం కోసం టార్గెట్ కమిటీ, అన్యూవల్ ప్లాన్ కమిటీ శనివారం పర్యటించింది.

అటవీ భూములను సాగుచేస్తే

## చర్యలు తప్పవు



**చందుర్తి, ప్రభాతవార్త :** అటవీ భూములను సాగుచేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని చందుర్తి ఇంచార్జి తహసీల్దార్ గోపాల్ అన్నారు. చందుర్తి మండలం దేవుని తండా గ్రామంలోని అటవీ ప్రాంతంలో ఇదే గిరిజన తండాకు చెందిన కొందరు అటవీ ప్రాంతంలో చెట్లను నరికి భూమిని చదును చేసి సాగుకు ప్రయత్నిస్తుండగా గ్రామస్తుల ఫిర్యాదు మేరకు శనివారం ఇంచార్జి తహసీల్దార్ గోపాల్ ఎంపిడివో రవీందర్ అటవీశాఖ అధికారులతో కలిసి సంఘటన స్థలానికి వెళ్లారు.

16వ పేజీలో...

## 10వ తేదిన మంత్రి ప్రశాంత్ రెడ్డి రాక



2లో..

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** ఈ నెల 010న మంత్రి ప్రశాంత్ రెడ్డి పెద్దపల్లి జిల్లాకు రానున్నారని పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి తెలిపారు. శనివారం కునారం రోడ్‌లో సభాస్థలి వద్ద ఏర్పాట్లను ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్దపల్లి నియోజక వర్గ ప్రజల చిరకాల ఆకాంక్ష త్వరలో నెరవేరనుందని పేర్కొన్నారు.

**రూ.119.5 కోట్ల ఆర్‌ఓబి పనులకు శంకుస్థాపన**

**50 ఏళ్లలో జరగని అభివృద్ధి పనులు ఎనిమిదేళ్లలో సాధ్యం చేసిన సీఎం కేసీఆర్**

**సభాస్థలి ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి**

# మునుగోడు ఉప ఎన్నిక ప్రచారంలో రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి

**గోదావరిఖని, ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా ఉత్కంఠగా ఎదురు చూస్తున్న మునుగోడు ఉప ఎన్నికలో భాగంగా అక్కడ జరుగుతున్న ప్రచారంలో రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ పాల్గొంటున్నారు. రాష్ట్రంలో ఎక్కడ ఉప ఎన్నిక వచ్చిన తెరాసా పార్టీ అభ్యర్థుల గెలుపునకు రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఆది నుంచి ఎన్నికల ప్రచారం పూర్తయ్యేంత వరకు చురుగ్గా పాల్గొంటూ అభ్యర్థిని ప్రజలకు దగ్గర చేయడంలో తన సాయశక్తుల కృషి చేస్తున్నారు. ఈ మేరకు నల్గొండ జిల్లా మునుగోడు నియోజక వర్గంలో జరుగుతున్న ఉప ఎన్నికల్లో భాగంగా రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఉప ఎన్నిక ప్రచారంలో శనివారం పాల్గొన్నారు. మునుగోడు నియోజక వర్గం చందూరు మండలం బంగారి గడ్డలో ఎమ్మెల్యే ఎన్నికల ప్రచారంలో పాల్గొని తెరాసా పార్టీ అభ్యర్థి గెలిపించాలని ప్రజలను కోరారు. ఉప ఎన్నికల్లో తెరాసా పార్టీ విజయం తథ్యమని, మునుగోడు గులాబీ జెండా ఎగురడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. సిఎం కెసిఆర్ చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు, రాష్ట్రంలో తెరాసా పాలన మునుగోడు తెరాసా అభ్యర్థిని గెలిపిస్తాయని జోష్యం చెప్పారు. ప్రజలందూ అన్ని పార్టీల నాయకులను



గమనిస్తున్నారని, చైతన్య వంతమైన ప్రజలు తెరాసా అభ్యర్థిని గెలిపించి ప్రతిపక్షాలకు తగిన గుణపాఠం నేర్పుతారని అన్నారు. ప్రజలు తెరాసా అభ్యర్థిని అఖండ మెజారిటీతో గెలిపించాలని ఈ సందర్భంగా ప్రజలను ఆయన కోరారు.

# గనుల ఉత్పత్తి లక్ష్యాల నిర్ణయం కోసం కమిటీల పర్యటన



మొదటి పేజీ తరువాయి

జిఎం సిపి అండ్‌పి కమిటీ కన్వీన ర్ నరసింహ రావు ఆధ్వర్యంలో కమిటీల్లోని సభ్యులైన జిఎం ఐఅండ్‌పిఎం టి.శ్రీనివాస్ రావు, జిఎం ఆర్జీ రీజియన్ కెవి.రావుతోపాటు వివిధ విభాగాలకు చెందిన కార్పొరేట్ కమిటీ సభ్యులు మాచరయ్య, ఎంజి.ప్రసాద్, డివి.రావు, గ్యాబ్రియల్ రాజు, చక్రవర్తి, దిలీప్ కుమార్, చిరంజీవులు, నటరాజు పర్యటించారు. ఈ సందర్భంగా ముఖ్య అధికారులతో కలిసి జిఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఏరియా జిఎం ఎ.మనోహర్, ఎస్ఓటూజిఎం ఎస్.సాంబయ్య, ఏరియా ఇంజనీర్ రాధాక్రిష్ణ రావు, ప్రాజెక్ట్ అధికారి జి.మోహన్ రెడ్డి, వకీలుపల్లి ప్రాజెక్ట్ అధికారి శ్రీనివాస్ రెడ్డి, డిజిఎం వర్క్ షాప్ ఎర్రన్న, ప్రాజెక్ట్ ఇంజనీర్ దుర్గాప్రసాద్, డిజిఎం ఐఇ మురళీక్రిష్ణ, ఎస్ఇసి హెచ్‌పి జి.సదానందం, మెనేజర్లు డి.రమేష్, రవి కిరణ్ తదితరులున్నారు.

# దళితులకు వరం దళిత బంధు

**- ఎమ్మెల్యే రమేష్‌బాబు**

**రుద్రంగి, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలో దళితులకు దళితబంధు పథకం వరంలాంటిదని, దళితుల అభ్యున్నతే ధ్యేయంగా ముఖ్యమంత్రి కేసీఆర్ దళితబంధు పథకాన్ని ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టారని వేములవాడ శాసన సభ్యులు చెన్నమనేని రమేష పేర్కొన్నారు. రుద్రంగి మండల కేంద్రంలో శనివారం దళితబంధు పథకం కింద రుద్రంగికి ఆరు యూనిట్లు మంజూరు కాగా వాటిలో మూడు యూనిట్లు కాదాసు లక్ష్మణ్ టైల్స్, రాగుట్ల నరేష్ సెంట్రింగ్, రాచర్ల రాధా ఫుట్‌వేర్‌లను అలాగే 5 లక్షల ఎస్‌డిఎఫ్ నిధులతో ఎస్‌సి కాలనీకి వాటర్ ప్లాంట్‌ను ఎమ్మెల్యే రమేష్‌బాబు జడ్పీ చైర్‌పర్సన్ అరుణ రాఘవరెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి దళిత కుటుంబానికి 10 లక్షల రూపాయలు దళితబంధు ద్వారా అందించడం సంతోషకరమన్నారు. రాబోయే రోజుల్లో మండలంలోని ప్రతి దళితునికి ఈ పథకం అందుతుందన్నారు. దీని ద్వారా ప్రతి దళిత కుటుంబం అభివృద్ధి కావాలని సూచించారు. నియోజకవర్గంలో మొదటి దశలో 100 యూనిట్లను పారదర్శకంగా ఎంపిక చేశామన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తర్వాత అభివృద్ధి కార్యక్రమాల్లో దళితబంధు ప్రత్యేకమన్నారు. సీఎం కేసీఆర్ 50 కోట్లతో 500 యూనిట్లను శాసన సభ్యులకు మంజూరు చేశారని



వాటితో పారదర్శకంగా లబ్ధిదారులకు ఎంపిక చేస్తామన్నారు. మరో 500 యూనిట్ల మంజూరు చేసిన సీఎం కేసీఆర్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గంగం స్వరూప మహేష్, జడ్పీటీసీ గట్ల మీనయ్య, సర్పంచ్ ప్రభలత మనోహర్, ఎంపీటీసీలు మంచె లావణ్య రాజేశం, చెప్యాల రవళిక సంజీవ్, దేవస్థానం చైర్మన్ కొమిరె శంకర్, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు తిరుపతి, గ్రామశాఖ అధ్యక్షుడు కమలాకర్, తహసీల్దార్ భాస్కర్, ఎంపిడివో శంకర్‌తో పాటు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# ఇంటర్నేషనల్ పాడియాట్రిక్ డే సందర్భంగా రోగులకు అవగాహన సదస్సు

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జగిత్యాల పట్టణ స్థానిక మేయో హాస్పిటల్‌లో ఇంటర్నేషనల్ పొడియాట్రిక్ డే పురస్కరించుకొని రోగులకు అవగాహన సదస్సు శనివారం ఏర్పాటు చేయడం జరిగింది. డాక్టర్ తాటిపాముల సురేష్ కుమార్ ఈసీ మెంబర్ తెలంగాణ ఇండియన్ ఓడియాటరీ అసోసియేషన్ మాట్లాడుతూ సమాజంలో మధుమేహ వ్యాధి అతివేగంగా విస్తరిస్తున్నదని మనందరికి తెలిసిందే. మధుమేహం వ్యాధుల బారీనా పడ్డవారు కాళ్లకు రక్తసరఫరా తగ్గి అలాగే నాడీ వ్యవస్థ దెబ్బతిని స్పర్శ దెబ్బతిని గాయాలు అవుతాయని, అట్టి గాయాలు కాకుండా తగు జాగ్రత్తలు పాటించడం ఎంతో అవసరం అని అన్నారు. అలాగే గాయాలైన వారు వాటిని




మాన్పించడానికి వెంటనే సరైన వైద్యం తీసుకుంటూ జాగ్రత్తలు పాటించవలెనని, పాటించనిచో ఎంతో మంది కాళ్లు లేదా చేతులు కోల్పోతున్నారని తెలిపారు. అటువంటి వారికోసం ఇండియన్ పోడియాట్రిక్ అసోసియేషన్ ఐ ప్రెవెవంట్ అంపుటేషన్ అన్న ఒక గొప్ప ఉద్దేశంతో గత పది సంవత్సరాలు పైగా డయాబెటిక్ పేషంట్ల కొరకు కృషి చేయడం జరుగుతుందని అని తెలిపారు. ఇందులో భాగంగా ఈ నెల 8వ తారీఖు నుండి 17 వరకు డైయాబెటిక్ ఫూట్ అల్సర్ పేషెంట్లకు ఉచితంగా చూడబడును. వైద్య సలహాలు ఇవ్వబడునని కావున ప్రజలు పెద్ద ఎత్తున అవకాశాన్ని వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీరాముల సుదర్శన్, వెంకటరమణ, గంగాధర్, శ్రీనివాస్, అజీజ్ తదితరులు పాల్గొన్నారు.

# తిరుమల తిరుపతి దేవాస్థానానికి చేరుకున్న మంత్రి కొప్పుల ఈశ్వర్



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** తిరుమల తిరుపతి దర్శనం కోసం ఒక్కరోజు పర్యటనలో భాగంగా కుటుంబ సభ్యులతో తిరుపతికి చేరుకున్న సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్. ఈ సందర్భంగా తిరుపతి విమానాశ్రయంలో మంత్రి కొప్పులకు ఘన స్వాగతం పలికిన స్థానిక నాయకులు. విమానాశ్రయం నుండి రోడ్డు మార్గంలో తిరుపతి చేరుకొని ఆదివారం శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని కొప్పుల ఈశ్వర్ దర్శించుకోనున్నారు.

# ప్రారంభానికి సిద్ధంగా ఉన్న వన్‌టౌన్ పోలీస్ స్టేషన్, పోలీస్ గెస్ట్‌హౌస్

**- సందర్శించి ఏర్పాట్లను పరిశీలించిన పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్, పోలీస్ కమీషనర్**



**గోదావరిఖని, ప్రభాతవార్త:** ఈ నెల 11న ప్రారంభానికి గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్, పోలీస్ గెస్ట్‌హౌస్‌తోపాటు అంతర్గాం పోలీస్ స్టేషన్‌లు సిద్ధమయ్యాయి. ఈ మేరకు ఈ భవనాలను తెలంగాణ రాష్ట్ర పోలీస్ హౌసింగ్ బోర్డు చైర్మన్ కోలేటి దామోదర్, రామగుండం పోలీస్ కమీషనర్ ఎస్.చంద్రశేఖర్ రెడ్డి, పెద్దపల్లి డిసిపి సిహెచ్.రూపేష్‌లు శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా వారు ఏర్పాట్లను పరిశీలించి చిన్న చిన్నగా మిగిలిన పనులను పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో గోదావరిఖని ఎసిపి గిరి ప్రసాద్, వన్‌టౌన్ సిఐలు గంగాధర రమేష్‌బాబు, ప్రసాద రావు, డిఇ విశ్వనాథం, ఎఇ సాయి చంద్, ఎఇ వినయ్ తదితరులున్నారు.

# మోడల్ స్కూల్ విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్



**చొప్పదండి ప్రభాతవార్త:** మండల పరిధిలోని రుక్మాపూర్ ఆదర్శ పాఠశాల విద్యార్థులు ఐఐటిలో ఎంపిక కావడంతో చొప్పదండి శాసన సభ్యులు సుంకె రవిశంకర్, జిల్లా కలెక్టర్ ఆర్.వి. కర్ణన్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ మేరకు ఎం. మైథిలి, కె. శ్రీనివాస్, కె. దివ్య, బి. అఖిల, ఎం. రేణుశ్రీ, కె. పుష్పలతలను వారు ప్రత్యేకంగా అభినందించారు. ప్రిన్సిపల్ కోలా రమేష్ అంకిత బావంతో పనిచేసిన అద్యపకులను అభినందించారు.

# అటవీ భూములను సాగుచేస్తే చర్యలు తప్పవు

మొదటి పేజీ తరువాయి

**- ఇంచార్జి తహసీల్దార్ గోపాల్**

దాదాపు రెండు ఎకరాల 20 గుంటల అటవీ భూమిని చదును చేసినట్లు విచారణలో తేలింది. అడిషనల్ కలెక్టర్ ఖీమ్యానాయక్ ఆదేశాల మేరకు మండల అధికారులు అటవీ ప్రాంతానికి చేరుకున్నారు. ఇకమీదట ఎవరైనా అటవీ భూములను చదును చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకొని కేసులు నమోదు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సర్వేయర్, అటవీశాఖ సిబ్బంది పాల్గొన్నారు.



## ఆరంభమైన శివకేశవ ఆలయ బ్రహ్మోత్సవాలు

ముస్తాబాద్, ప్రభాతవార్త :



మండల కేంద్రంలోని శివకేశవ ఆలయంలో ఆలయ చైర్మన్ ఎల్సాని దేవయ్య ఆధ్వర్యంలో బ్రహ్మోత్సవాలు ఘనంగా మొదలయ్యాయి. మూడు రోజుల పాటు జరిగే ఈ ఉత్సవాల్లో భాగంగా ఆదివారం రోజు సాయంత్రం రథాల ఊరేగింపు, శోభాయాత్ర, పురవీధుల గుండా నిర్వహించబడునని, సోమవారం రోజున బలిహరణము, మహాపూర్ణాహుతి, చక్రతీర్థము, దేవతోద్వాసనము, ఋత్విక్ సన్మానము, ఆశీర్వచనములు, ఏకాంతసేవ, సప్తవర్ణములు, పుష్పోత్సవములు, నిర్వహించబడునని కావున ఇట్టి కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని భగవంతుని కృపకు పాత్రులు కాగలరని సర్పంచ్ గాండ్ల సుమతి కృష్ణమూర్తి, ఆలయ కమిటీ సభ్యులు, ప్రజలను కోరారు.

## ప్రాణపాయ స్థితి ఉన్న వారికి రక్తదానం చేసి ప్రాణదాతలవ్వండి

### - సర్వాయి పాపన్న గౌడ సంక్షేమ సంఘం పెద్దపల్లి జిల్లా యూత్ అధ్యక్షులు తాళ్లపల్లి విష్ణు వర్ధన్ గౌడ్

ముత్తారం, ప్రభాతవార్త.



ప్రాణపాయ స్థితి ఉన్న వారికి రక్తదానం చేసి ప్రాణదాతలవ్వాలని సర్వాయి పాపన్న గౌడ సంక్షేమ సంఘం పెద్దపల్లి జిల్లా యూత్ అధ్యక్షులు తాళ్లపల్లి విష్ణు వర్ధన్ గౌడ్ అన్నారు. శనివారం గోదావరి అర్బన్ మల్టీ స్టేట్ క్రెడిట్ కో ఆపరేట్ సొసైటీ లిమిటెడ్ నాందేడ్ వేంనూర్ బ్రాంచి ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ రక్తదాన శిబిరంలో సర్వాయి పాపన్న గౌడ సంక్షేమ సంఘం పెద్దపల్లి జిల్లా యూత్ అధ్యక్షులు తాళ్లపల్లి విష్ణు వర్ధన్ గౌడ్ పాల్గొని రక్తదానం చేశారు. రక్తదానం చేసిన విష్ణు వర్ధన్ గౌడ్‌ను గోదావరి అర్బన్ మల్టీ స్టేట్ క్రెడిట్ కో ఆపరేట్ సొసైటీ లిమిటెడ్ అభినందించారు. కార్యక్రమంలో ఎస్‌బి నబీ, బ్యాంక్ మెనేజర్ కొమ్ము రమేష , తిరుపూతి, బ్యాంక్ సిబ్బంది ఉన్నారు.

## బడుగు బలహీన వర్గాల ప్రజలు రాజ్యాన్ని ఏలాలి

### - విశారదన్ మహారాజ్

ముస్తాబాద్, ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్రంలో కుటుంబ పాలన కాదు అగ్రవర్ణ కులాల పాలనే కొనసాగుతుందని డిఎస్‌పి(దళితశక్తి ప్రోగ్రాం) రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ విశారదన్ మహారాజ్ అన్నారు. ముస్తాబాద్ మండలానికి చేరుకున్న పదివేల కిలోమీటర్ల స్వరాజ్య పాదయాత్ర సందర్భంగా వారికి మండల కేంద్రంలో మంగళహారతులతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో విశారదన్ మహారాజ్ మాట్లాడుతూ బీసీ, ఎస్సీ, ఎస్టీలకు ఓటు ఊరికనే రాలేదని అంబేద్కర్ అగ్రవర్ణాలతో యుద్ధం చేసి ఓటు హక్కును సాధించారన్నారు. ఓటును అమ్ముకుంటే కన్న బిడ్డలను అంబేద్కర్ ఆశయాలను అమ్ముకున్నట్లేనని అన్నారు. ఈ దేశంలో రాష్ట్రంలో అగ్రవర్ణాల రాజ్యాధికారం కోసం జరిగిన ఉద్యమాల్లో బీసీ, ఎస్సీ, ఎస్టీలు ఎందరో బలైపోయారని, ఏ ఒక్క అగ్రవర్ణం వారు పేదల రాజ్యం కోసం చేస్తున్న ఈ యాత్రకు కనీస సంఘీభావం కూడా తెలుపలేదన్నారు. వందకు మూడు కోట్ల మంది బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనార్టీ ప్రజల రాజ్యాధికారం కోసమే పదివేల కిలోమీటర్ల స్వరాజ్య పాదయాత్ర చేపట్టానని రాజ్యాధికారంలో మార్పు అంటే బీసీ ఎస్సీ ఎస్టీ ప్రజలను సింహాసనం ఎక్కించిన నాడే మార్పు జరిగినట్లని ప్రభుత్వాలు మారినంత మాత్రాన మార్పు జరిగినట్లు కాదని ప్రజలు గుర్తించాలన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీల మద్యం డబ్బులతో వేల కోట్ల రూపాయలతో ఈ ప్రభుత్వాలు నడుస్తున్నాయన్నారు. ఓట్లను అమ్ముకుని జెండాలు పట్టి, పన్నులు కట్టి జేజేలు కొట్టి, బంగారం పళ్లెంలో పెట్టి రాజ్యం అగ్రవర్ణ నాయకులకు అప్పగిస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డిఎస్‌పి జిల్లా అధ్యక్షురాలు కీర్తన, మండల అధ్యక్షుడు జిల్లెళ్ళ మహేష్, మాజీ సర్పంచ్ ఓరుగంటి తిరుపతి, మాజీ జడ్పీటీసీ యాదగిరి గౌడ్, అంబేద్కర్ సంఘాల నాయకులు, బీసీ, ఎస్సీ, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదకరంగా మారిన ప్రయాణం

### - రామలక్ష్మణపల్లె, ఆవునూరు ప్రయాణీకులకు పొంచి ఉన్న ప్రమాదం

ముస్తాబాద్, ప్రభాతవార్త :



మండలంలోని ఆవునూరు నుండి రామలక్ష్మణపల్లెకు వెళ్లే రహదారిలో గత నెల రోజుల క్రితం ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలకు పెద్ద చెరువు మత్తడి దూకడంతో వరద ప్రవాహం ఉధృతికి సుమారు యాభై మీటర్ల మేర రోడ్డు పక్కన మట్టి కొట్టుకుపోయి కయ్యలు ఏర్పడి పెద్ద పెద్ద గుంతలు ఏర్పడడంతో నిత్యం పొలాల వద్దకు వెళ్ళే రైతులకు ఆ మార్గం గుండా ప్రయాణించే వాహనదారులకు ప్రమాదం పొంచి ఉందని, అసలే ప్రమాదకర మూలమలుపులు ఆపై రోడ్డు పక్కనే గుంతలు ఉండడంతో వాహనదారులం ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, వెంటనే అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి ఆ ప్రాంతం గుండా ప్రయాణించే వారికి కష్టాలను తీర్చాలని ప్రజలు కోరుతున్నారు. ఇట్టి విషయంపై సంబంధిత శాఖ ఏఈని ఫోన్లో వివరణ కోరగా ప్రతిపాదనలు పంపించామని సాంక్షన్ కాగానే పనులు త్వరలోనే మొదలు పెడతామని తెలిపారు.

## లక్కారం జడ్పిహెచ్‌ఎస్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

### - చిన్నపాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్న పూర్వ విద్యార్థులు

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలంలోని లక్కారం గ్రామంలో గల జడ్పిహెచ్‌ఎస్ పాఠశాలకు చెందిన 2003-04లో పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం శనివారం జరిగింది. అప్పటి విద్యార్థినీ, విద్యార్థులు పాఠశాలలో ఒక వేదికపైకి చేరారు. ఈ సందర్భంగా అప్పటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. అంతేగాకుండా విద్యార్థినీ, విద్యార్థులు ఉపాధ్యాయినీ, ఉ పాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అత్తె లలిత, రైతు బంధు మండల కన్వీనర్ అత్తె చంద్రమౌళి, ఎంపిటిసి ఒద్ది తిరుమల తిరుపతి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజేశ్వర్ రావు, పాఠశాల చైర్మన్ రవి, పూర్వ విద్యార్థులు దేవ స్వామి, సమ్మయ్య,రాజ్‌కుమార్, తిరుపతి, శంకర లింగం, శ్రీనివాస్, చంద్రయ్య, నరేష్, ప్రశాంత్, కుమార్, రాజ్‌కుమార్, ఓంకార్, సుమలత, పద్మ, రజిత, శైలజ, రాణి, గణేష్, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఘనంగా సద్దుల బతుకమ్మ సంబురాలు

మల్లాపూర్ - ప్రభాతవార్త :



మండలంలోని కొత్తదాంరాజ్‌పల్లి గ్రామంలో సద్దుల బతుకమ్మ పండగ సంబురాలు శనివారం అంబరాన్నంటాయి. తీరొక్క పువ్వులతో చేసిన బతుకమ్మల వద్ద మహిళలు కోలాహలంగా ప్రత్యేక వేషాధారణలతో డిజె పాటలు, బతుకమ్మ పాటలతో ఆడిపాడారు. అందరు కలిసి మెలసి చిన్న, పెద్ద కుల, మత బేధాలు లేకుండా అందరూ కలిసి బతుకమ్మ ఆడిపాడారు. పిండి వంటలతో చేసిన సద్దులను మహిళలు ఇచ్చి పుచ్చుకున్నారు. ఒకరి సద్దులను ఇంకొకరికి పంచుకుంటూ, వాయినాలు ఇచ్చుపుచ్చుకుంటూ సంబురాలు జరుపుకున్నారు. చిన్నారులు చేసిన నృత్యాలు అలరించారు. బతుకమ్మ అనంతరం గోదావరిలో బతుకమ్మను నిమజ్జనం చేశారు. బతుకమ్మ ఆడే మహిళలకు ఎలాంటి అసౌకర్యం లేకుండా గ్రామ పంచాయితీ వారు, గ్రామపెద్ద మనుషులు అన్ని ఏర్పాట్లు చేశారు.




## విద్యార్థులకు నోట్‌బుక్కులు, పెన్నుల పంపిణీ

మెట్‌పల్లి - ప్రభాతవార్త :



పట్టణంలోని 5వ వార్డులోని లారీ అసోసియేషన్ కార్యాలయంలో లారీ ఓనర్ అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు బొమ్మెన శంకర్ శనివారం పలువురి విద్యార్థులకు నోట్‌బుక్కులు, పెన్నులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మోహన్, నయిం, మల్లేష్, అజిత్, తదితరులు పాల్గొన్నారు.

## కోట అనిల్‌కు ఘన నివాళులు

మెట్‌పల్లి - ప్రభాతవార్త :



పట్టణానికి చెందిన కోట అనిల్ ఇటీవల మృతి చెందగా చంద్రసేన యూత్, శ్రీరామ్ యూత్, లెజెండ్రి లయన్స్ యూత్, వినయాక స్టార్ యూత్‌ల ఆధ్వర్యంలో అనిల్‌కు శనివారం ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా మిత్రుడు అనిల్‌తో గడిపిన జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయా యూత్‌ల సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ఒప్పందం ప్రకారం బాధితుని కుటుంబానికి నష్టపరిహారం చెల్లించిన పిసి పటేల్ యాజమాన్యం

గోదావరిఖని, ప్రభాతవార్త.



ఆత్మహత్య చేసుకున్న రామగుండం కార్పొరేషన్ 12వ డివిజన్‌కు చెందిన పూదరి ప్రవీణ్ కుటుంబానికి ఒప్పందం ప్రకారం పిసి పటేల్ యాజమాన్యం శనివారం నష్ట పరిహారాన్ని చెల్లించింది. ఆత్మహత్య చేసుకున్న ప్రవీణ్ కుటుంబానికి నష్టపరిహారం చెల్లించి న్యాయం చేయాలని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ పిసి పటేల్ యాజమాన్యంతో చర్చలు జరిపి 18లక్షల రూపాయలు చెల్లించేందుకు ఒప్పందం చేశారు. ఇందులో నుంచి గతంలో 3లక్షల రూపాయలు చెల్లించగా, మిగతా 15లక్షల రూపాయలు చెక్‌ను పిసి పటేల్ కంపెనీ ప్రతినిధులు 12వ డివిజన్ కార్పొరేటర్, 5వ ఇంక్లయిన్ తెరాసా అధ్యక్షులు బొడ్డు రజిత రవీందర్ చేతుల మీదుగా శనివారం బాధితుని కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే కోరుకంటి చందర్, డివిజన్ కార్పొరేటర్ బొడ్డు రజిత రవీందర్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో పిసి పటేల్ కంపెనీ ప్రతినిధులు పెద్దపల్లి రవీందర్, బాకం సంతోష్, కిషన్, పసుల బాబు తదితరులున్నారు.

## రక్తదానం చేసిన అర్బన్ బ్యాంక్ ఉద్యోగులు

గోదావరిఖని, ప్రభాతవార్త.



అంత ర్జాతీయ రక్తదాన దినోత్సవం సందర్భంగా గోదావరి అర్బన్ బ్యాంక్ ఎండి. దనాంజాయ్ తాంబేకర్ ఆదేశాల మేరకు గోదావరిఖని శాఖ మెనేజర్ వంగల బలరాం రెడ్డి ఆధ్వర్యంలో గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రిలో శనివారం రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా అర్బన్ బ్యాంక్ ఉద్యోగులు రక్తదానం చేశారు. అనంతరం బలరాం రెడ్డి మాట్లాడుతూ రక్తదానం చేసిన వారు ప్రాణపాయ స్థితిలో ఉన్న వారికి ప్రాణదాతలు అవుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మారం బ్రాంచి మెనేజర్ చంద్రశేఖర్, సిబ్బంది శ్రీధర్, రాంరెడ్డి, రాకేష్, అభిలాష్, రాజ్‌కుమార్, మహేందర్ రెడ్డి తదితరులున్నారు.




## అంబరాన్నంటిన బతుకమ్మ సంబరాలు

**- వేడుకలకు హాజరైన ఎమ్మెల్యే రమేష్‌బాబు**

**- దసరా తర్వాత రుద్రంగిలో బతుకమ్మ పండుగ ఆనవాయితీ**

రుద్రంగి, ప్రభాతవార్త :



రుద్రంగి మండల కేంద్రంలో శనివారం బతుకమ్మ సంబరాలు ఘనంగా జరిగాయి. ప్రతి సంవత్సరం రుద్రంగిలో దసరా తర్వాత బతుకమ్మ వేడుకలను నిర్వహించడం ఇక్కడ ఆనవాయితీ ఇట్టి వేడుకలకు ఎమ్మెల్యే రమేష్‌బాబుతో పాటు జడ్పీ చైర్‌పర్సన్ అరుణ రాఘవరెడ్డి, ఎంపీపీ గంగం స్వరూప మహేష్, జడ్పీటీసీ గట్ల మీనయ్య, కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి ఆది శ్రీనివాస్, గ్రామ సర్పంచ్ తర్రె ప్రభలత మనోహర్ హాజరైనారు. గ్రామంలోని మహిళలు బతుకమ్మలను తీరొక్క పూలతో పేర్చి ప్రతి ఇంటి నుండి బతుకమ్మను పోయిరావమ్మా మళ్లి రావమ్మా అంటూ మహిళలు బతుకమ్మలతో సందడి చేశారు. పూలను పూజించే తెలంగాణ సాంప్రదాయ పండుగ బతుకమ్మలను గ్రామ కూడళ్లలో పెట్టి మహిళలు పెద్ద ఎత్తున డీజే చప్పుళ్లతో ఆట పాటలతో పాటలు పాడుతూ బతుకమ్మను సాగనంపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మంచె లావణ్య రాజేశం, చెప్యాల రవళిక సంజీవ్‌తో పాటు వార్డు సభ్యులు, అఖిలపక్ష నాయకులు, గ్రామ ప్రజలు మహిళలు పాల్గొన్నారు.

## మున్సిపల్ చైర్‌పర్సన్‌ను అభినందించిన పిఆర్‌టియు సంఘం

వేములవాడ, ప్రభాతవార్త :



కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన స్వచ్ఛత అవార్డు వేములవాడ మున్సిపాలిటీకి రావడం పట్ల మున్సిపల్ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి రాజును పిఆర్‌టియు సంఘం సభ్యులు అభినందించారు. శనివారం పిఆర్‌టియు సంఘం సభ్యులు, ఉపాధ్యాయులు వేములవాడ మున్సిపల్ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి రాజును వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ స్వచ్ఛత అవార్డు రావడంతో మాపై మరింత బాధ్యత పెరిగిందని, పాలకవర్గం సభ్యులు ప్రజల సహకారం వల్లే వేములవాడ పట్టణానికి స్వచ్ఛత అవార్డు వచ్చిందన్నారు. మమ్మలిన సన్మానించిన పిఆర్‌టియు సంఘం సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఆర్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎడ్ల కిషన్, మాడిశెట్టి మహేష్, జిల్లా మండల సభ్యులు శ్రీనివాసచారి, యోగేందర్, హన్మాండ్లు, రాం ప్రభు, వేణు, రవి, గోవర్ధన్, శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నీటి సరఫరాలో అంతరాయం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

గోదావరిఖని నుంచి యైటింక్లయిన్ కాలనీకి వచ్చే ప్రధాన పైప్ లైన్ మరమ్మత్తులు జరుగుతున్న కారణంగా నేడు, రేపు యైటింక్లయిన్‌కాలనీ, పోతనకాలనీకి నీటి సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని డిజిఎం, అధికార ప్రతినిధి జి.రాజేంద్ర ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. కాలనీవాసులు నీటిని పొదుపుగా వాడుకోవాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు.

## శశికుమార్‌ను పరామర్శించిన గొల్లపల్లి వైస్ ఎంపిపి ఆవుల సత్యం

గొల్లపల్లి,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రానికి చెందిన ఆవుల శశికుమార్ క్షయ ట్యూబర్‌క్యూలస్ మెనింజైటిస్ వ్యాధితో నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా స్థానిక గొల్లపల్లి వైస్ ఎంపిపి ఆవుల సత్యం శనివారం ఆసుపత్రిలో పరామర్శించి, డాక్టరును కలిసి శశికుమార్ యొక్క ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకొని చలించి తక్షణ సహాయంగా తన వంతుగా 10 వేల రూపాయలు ఆర్థిక సహాయం వారి కుటుంబ సభ్యులకు అందించి తన మానవత్వం చాటుకున్నాడు.

## మాట ఇచ్చాం...నెరవేర్చాం, అభివృద్ధి చేసుకుందాం...!

**- ఆటో యూనియన్ భవన నిర్మాణానికి 10 లక్షల చెక్కు అందజేత**

వేములవాడ, ప్రభాతవార్త :



వేములవాడ నియోజకవర్గంలో ప్రజలు సస్యశ్యామలంగా ఉండాలనేదే మా ప్రధాన లక్ష్యమని, ఇచ్చిన మాట నెరవేర్చామని వేములవాడ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్‌బాబు అన్నారు. వేములవాడ పట్టణంలోని ఆటో యూనియన్ భవన నిర్మాణం కొరకు ఎమ్మెల్యే బాబు నిధుల నుండి 10 లక్షల రూపాయలు మంజూరు చేసి చెక్కును యూనియన్ అధ్యక్షులు దేవరాజ్, సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ ఆధ్వర్యంలో ఎమె ్మల్యే రమేష్‌బాబును పూలమాల శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి తదితరులు ఉన్నారు.

## దోస్త్ స్పెషల్ ఫేజ్ అడ్మిషన్ల గడువు పెంపు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

2022-23 విద్యా సంవత్సరానికి గాను డిగ్రీ అడ్మిషన్లకై ప్రత్యేక ఫేజ్ ద్వారా ఈ నెల 11 వరకు గడువు పెంచినట్లు ఎస్‌కెఎన్‌ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డా.అరిగెల అశోక్ ఒక ప్రకటనలో తెలిపారు.కళాశాలలోని సైన్సు,ఆర్ట్స్,కామర్స్ విభాగంలో ఖాళీలు ఉన్నట్లు తెలిపారు.ఇంటర్మీడియట్ పూర్తి చేసి గత ఫేజ్‌లలో దరఖాస్తు చేసుకోనివారు,గత ఫేజ్‌లలో సీటు పొందని వారు ప్రత్యేక ఫేజ్ ద్వారా అడ్మిషన్ పొందవచ్చని పేర్కొన్నారు.ఎస్‌కెఎన్‌ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల జిల్లాలోని అన్ని వసతులున్న అతిపెద్ద కళాశాల అతిపెద్ద కళాశాల అని,అనుభవం,భోదన నైపుణ్యం గల అద్యాపకుల అందుబాటులో ఉంటారని తెలియజేశారు.ఇక్కడ చదువుకున్న విద్యార్థులు వివిధ రంగాలలో రాణిస్తున్నారని ఇటీవల జరిగిన పిజీ ఎంట్రెన్స్ పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచారని తెలియజేశారు.కావున ఇట్టి అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## లింగంపేటలో బతుకమ్మ సంబరాలు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల రూరల్ మండలం లింగంపేట గ్రామంలోని 10వ వార్డులో బతుకమ్మ సంబరాల్లో మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సంబరాల్లో కుల సంఘం పెద్దమనుషులు సిరికొండ లక్ష్మణ్, సిరికొండ శ్రీనివాస్, జంగా ఉదయ వినరేష్, సిరికొండ ధర్మయ్య, ఎం.మహేష్, కొత్తూరి దేవేందర్, సరికొండ చిరంజీవి కిషన్‌లు పాల్గొన్నారు.

## లబ్ధిదారునికి సిఎంఆర్‌ఎఫ్ చెక్కును అందజేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల పట్టణ 36వ వార్డుకు చెందిన బి.రామకృష్ణక సిఎం సహాయనిధి ద్వారా మంజూరైన 12 వేల రూపాయల విలువగల చెక్కును లబ్ధిదారునికి జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో అందజేసిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్, ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ రాజేశం గౌడ్.

## ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

**- డిటిఎఫ్ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజిరెడ్డి**

వేములవాడ, ప్రభాతవార్త :



పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజిరెడ్డి అన్నారు. వేములవాడ పట్టణంలోని ఓ ప్రైవేటు కాలేజీ ఆవరణలో శనివారం డిటిఎఫ్ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి పాఠశాలలో మౌళిక వసతులను కల్పించాలన్నారు. ప్రమోషన్లు బదిలీలు వెంటనే చేపట్టాలన్నారు. ఉపాధ్యాయ సమస్యలపై ప్రభుత్వం పట్టించుకోకపోతే తగిన రీతిలో సమాధానం చెప్పే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. డిటిఎఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ మెంబర్ బూర సదానందం మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయులందరికీ పెన్షన్ అమలు చేయాలన్నారు. జిల్లా ఉపాధ్యక్షులు వంగా తిరుపతి మాట్లాడుతూ 317 జీవో వల్ల నష్టపోయిన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం న్యాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో చందుర్తి వేములవాడ మండలాల అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## మునుగోడు ప్రచారంలో ఎంపీపీ శరత్‌రావు

**-గట్టుప్పల్ మండలంలో గడప గడపకు ప్రచారం**

ముస్తాబాద్, ప్రభాతవార్త :



మునుగోడు ఉప ఎన్నిక ప్రచారంలో టిఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థికి మద్దతుగా గట్టుప్పల్ మండలంలో ఎంపీపీ శరత్‌రావు, గడప గడపకు తిరిగి ప్రభాకర్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రచారం చేస్తున్నారు. ఈ సందర్భంగా వారు ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు అర్థమయ్యేలా వివరిస్తూ, కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలతో లబ్ధిపొందని కుటుంబం లేదని ప్రజల కష్టాలు తెలిసిన నాయకుడు కాబట్టే మనిషి పుట్టిన దగ్గరి నుండి మరణించిన తర్వాత కూడా వారివారి కుటుంబాలను ఆదుకునే విధంగా ఏదో ఓ రకంగా ప్రజా సంక్షేమ పథకాలు రూపొందించి అమలు చేస్తున్నారు కాబట్టి ప్రజలంతా కేసీఆర్ పార్టీ అభ్యర్థిని గెలిపించాలని కనపడ్డ ప్రతీ ఓటరును కోరుతున్నామన్నారు. వారితో పాటు రాజకీయ ఉద్దండులు జడ్పీటీసీ గుండం నర్సయ్య, రాష్ట్ర రజక సంఘం అధ్యక్షుడు అక్కరాజు శ్రీనివాస్‌తో పాటు టిఆర్‌ఎస్ నాయకులు ఈ ప్రచారంలో పాల్గొన్నారు.

మెటుపల్లి వార్త

## కోజన్‌కొత్తూర్‌లో ఆర్టీసి చైతన్య కళాబృందం ఆధ్వర్యంలో కళా ప్రదర్శన

ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :

ప్రజల వద్దకే ఆర్టీసి కార్యక్రమంలో భాగంగా ఆర్టీసి ఎండి ఆదేశాల మేరకు మెట్‌పల్లి డిపో మేనేజర్ లక్ష్మి ప్రసూన, అసిస్టెంట్ మేనేజర్ రాజయ్య, ఎడిసి నాగన్న, కార్గో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ ఉపేందర్‌ల ఆధ్వర్యంలో మండలం లోని కోజన్‌కొత్తూర్ గ్రామంలో శనివారం ఆర్టీసి చైతన్య కళాబృందం ఆధ్వర్య ంలో కళా ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్టీసి గురించి ఆర్టీసి కల్పిస్తున్న టువంటి రాయితీల గురించి పాటల ద్వారా నాటికల ద్వారా ప్రజలకు తెలియపరిచారు. ఆర్టీసి బస్సులో ప్రయాణం సురక్షితం, ప్రైవేట్ వాహనాల్లో ప్రయాణం ప్రమాదకరమని తెలుపుతూ పాటలు పాడారు. ఆర్టీసి బస్సులను ఎలాంటి అడ్వాన్స్ లేకుండా కిరాయికి ఇస్తారాని తెలిపారు. నిరుద్యోగ యువకులకు లైట్ వెహికల్ లైసెన్స్ కల్గి ఉండి జగిత్యాల డిపోలో హెవి డ్రైవింగ్ లైసెన్స్‌లో శిక్షణ ఇప్పించి రాబోయే రోజుల్లో ఆర్టీసిలోనే ఉద్యోగ ఉపాధి కల్పించి నటువంటి చక్కటి పథకాన్ని ఆర్టీసి ప్రవేశపె ట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఎంపిటిసి భూమేష్, సర్పంచ్ దాసరి పోశెట్టి, ఆవుల మహేష్‌లు మాట్లాడుతూ ఆర్టీసి సంస్థ ప్రజలదని, దీనిని కాపాడుకోవాల్సిన బాధ్యతకూడా మనపైనే ఉందన్నారు. ఆర్టీసి బస్సులోనే సురక్షిత ప్రయాణం చేస్తామని గ్రామ ప్రజలు తెలిపారు. ఈ కళా ప్రదర్శనలో గ్రామ ప్రజలు సుమారు 200మంది పాల్గొన్నారు.

## గోదావరి అర్బన్ బ్యాంక్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :




పట్టణంలోని గోదావరి అర్బన్ బ్యాంక్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం శనివారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పట్టణంలోని రాధ్యా బ్లడ్ బ్యాంక్‌లో బ్యాంక్ ఖాతాదారులు, యువకులు ఆసక్తిగా రక్తదానం చేసి పలువురికి బ్యాంక్ మేనేజర్ జోగ నవీన్ మెమెంటో, ధృవీకరణ పత్రాలను అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో రక్తదానం చేసిన ముక్క సందీప్, జోగ రఘురాం, పి.ధనరాజ్, మహ్మద్ రసూల్, షేర్ల రవి, గుమ్మల నరేష్, బ్యాంక్, బ్యాంక్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఎంపి, పిఎంపి వేల్ఫేర్ ఆసోసియేషన్ ఆధ్వర్యంలో డా.గంగాసాగర్‌కి సన్మానం

మెట్‌పల్లి - ప్రభాతవార్త :



ఆర్ఎంపి, పిఎంపి అసోసియేషన్ ఆధ్వర్యంలో మల్లాపూర్ మండలంలోని రాఘవపేట్ గ్రామంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డా.గంగాసాగర్‌ని శనివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మండలాధ్యక్షుడు డా.లక్ష్మినర్సయ్య మాట్లాడుతూ ఆర్ఎంపి, పిఎంపిల సంఘ భవనానికి సహకరించాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో గౌరవాధ్యక్షుడు సతీష్, రాంబాబు, సాయికుమార్, రాజేంధర్, రఫి, నాగేష్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## దళిత వర్గాలను విఛ్చిన్నం చేయడానికే నిరంతరం కుట్రలు

మెట్‌పల్లి - ప్రభాతవార్త :



దళిత వర్గాలను విచ్ఛిన్నం చేయడానికే కుట్రలు పన్నుతున్నారాని బిజెపి ఎస్సి మోర్చ జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల శ్రీనివాస్ తెలిపారు. శనివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి దళిత వర్గాలను విచ్ఛిన్నం చేసేందుకు నిరంతరం కుట్రలు పన్నుతున్నారాని అందులో బాగంగానే అనాదిగా హైందవ సమాజం జరుపుకుంటున్న విజయదశమి ఉత్సవాల్లో భాగంగా యాచారం గ్రామంలో గ్రామ ఎంపిపి కొప్పు సుకన్య భాషా దశమి ఉత్సవాలను జరుపుతున్న సందర్భంలో జీర్ణించుకొని మంచిరెడ్డి కిషన్‌రెడ్డి ఆర్థిక బలంతో కొప్పుల సుకన్య భాషాలపై భౌతిక దాడులు చేసి గాయపరిచారాన్నారు. మంచిరెడ్డి కిషన్‌రెడ్డి దళిత వ్యతిరేక వైఖరి ఈ నాటిది కాదని దళితులపై చేసే దాడులు ఇది మొదటిది కాదని ఇట్టి ఘటనను ఖండిస్తున్నామని మరోసారి ఇదే జరిగితే ప్రదా దాడి చేస్తామని హెచ్చరించారు. బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సామాజిక సేవ కార్యక్రమంలో బ్యాంకు ఉద్యోగులు

సుల్తానాబాద్, ప్రభాతవార్త :



సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని గోదావరి అర్బన్ బ్యాంక్ ఉద్యోగులు బ్యాంకు ఖాతాదారులకు అన్ని సేవలు అందిస్తూ సామాజిక సేవా కార్యక్రమాల్లో కూడా మేము సైతం అంటూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు. ప్రపంచ రక్త దాన దినోత్సవం పుర్కరించుకొని గోదావరి అర్బన్ బ్యాంక్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిభిరాన్ని ఏర్పాటు చేయగా 48మంది రక్తదాన శిభిరంలో పాల్గొని రక్తాన్ని అందించారు. ఈ కార్యక్రమానికి మాజీ జెడ్పిటీసీ అయిల రమేష్ హాజరై మాట్లాడుతూ బ్యాంకు మేనేజర్ సంతోష్ ఆధ్వర్యంలో చిరు వ్యాపారులకు లోన్లు అందిస్తూ వారి ఆర్థిక అభివృద్ధి ఎదుగుదలకు బ్యాంకు ఎంతో తోడ్పాటునందిస్తుందని, కరోనా సమయంలో సైతం ఎంతోమందికి మాస్కులు, సానిటైజర్లు అందించి ప్రజల మన్ననలు పొందారని అభినందించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర శ్రీనివాస్, స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు ముస్త్యాల రవీందర్, వలస రాజేశం, బైరగోని రవి, మినుపాల సాగర్, బ్యాంకు సిబ్బంది తిరుపతి, రమేష్, మౌనిక, వరలక్ష్మి, మానస, శ్రావణ్, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## వీఆర్ఏల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలి

ప్రభాతవార్త, ఇల్లందకుంట :




ఇల్లందకుంట మండలంలోని రాష్ట్ర వీఆర్ఏ జేఏసి పిలుపు మేరకు ఇల్లందకుంట మండలవీఆర్ఏ జేఏసి చైర్యన్ భైరుమల్ల తిరుపతి ఆధ్వర్యంలో తమ న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని చేస్తున్న వీఆర్ఏల నిరవధిక సమ్మె 76వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా మండల వీఆర్ఏ జేఏసి కోచైర్మన్ పంజాల జనార్ధన్ మాట్లాడుతూ గత 76 రోజులుగా సమ్మె చేస్తున్నప్పటికి ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణిగా వ్యవహరించడం బాధాకరమని, ప్రభుత్వం వీఆర్ఏలను పట్టించుకోవడంలేదని, సీఎం కేసిఆర్ గతంలో ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదని, కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో కష్టపడిన వాళ్ళకు కన్నీల్లే దిక్కయ్యాయని తమ బాధను వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం వీఆర్ఏల సమస్యలపై స్పందించి తమకు న్యాయం చేయాలని లేనపక్షంలో ఇట్టి సమ్మెను మరింత ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శులు భైరుమల్ల సంపత్, ముద్రబోయిన రవికుమార్, కోశాధికారులు దర్గుల మధుకర్, కోడం పోచమ్మ, సమన్వయకర్తలు భోగం విష్ణువర్ధన్, చదువు విక్రమ్‌రెడ్డి, కనుమల్ల మల్లయ్య, ధార కౌసల్య, ఎమ్‌డి సర్వర్, మాదాసు రమ, గూడెపు కవిత, నేరెళ్ళ అనూష, పర్లపల్లి కనుకయ్య, గుత్తికొండ లింగయ్య, మైలగాని సారయ్య, గుత్తికొండ సంపత్, మీనుగు సదానందం, చింత కొమురయ్య, కర్నె రమేష్, చర్లపల్లి కవిత, పెనుకుల రాయమల్లు తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

సుల్తానాబాద్,ప్రభాతవార్త :



సీజనల్ వ్యాధుల పట్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలని, ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని డీఎమ్‌ఓ రాజమౌళి సూచించారు. శనివారం సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని స్వప్న కాలనీలో దురుసేటి నాసిత్ కు డెంగ్యూ పాజిటివ్ రాగ గర్రెపల్లి వైద్యాధికారి మధూకర్‌రెడ్డి ఆదేశాల మేరకు స్వప్న కాలనీలోని వారి నివాసాన్ని సందర్శించి పైరాత్రిన్ స్ప్రే చేసి చుట్టుపక్కల ఉన్నటువంటి ఇండ్లలో ఫీవర్ సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎమ్‌ఓ ఎంహెచ్ఎన్ అధికారి రాజమౌళి మాట్లాడుతూ అతి భయంకరమైన డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వంటి వ్యాధులు రాకుండా ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఇండ్లలో నీటి నిల్వాలు లేకుండా చూసుకుంటే దోమలు రాకుండా ఉంటాయని సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ వెంకట్ రెడ్డి, ఏఎన్ఎం న్యాతరి రమాదేవి, ఆశా కార్యకర్తలు స్వప్న, సూజాత, సంపత్, పాల్గొన్నారు.

## చెట్టిపల్లి శివాజీ ఒంటెద్దు పోకడలు మానుకోవాలి

**- ఆరె సంక్షేమ సంఘం జిల్లా కన్వీనర్ భూసారపు బాపురావు**

హుజూరాబాద్, ప్రభాతవార్త :



ఆరె సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చెట్టిపల్లి శివాజీ ఒంటెద్దు పోకడలను, ఏకపక్ష నిర్ణయాలను వెంటనే మానుకోవాలని కరీంనగర్ జిల్లా కన్వీనర్ భూసారపు బాపురావు అన్నారు. శనివారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఆరె సంక్షేమం అహర్నిశలు కృషి చేస్తున్న సంఘం రాష్ట్ర గౌరవ స్టీరింగ్ కమిటి చైర్మన్ లింగంపల్లి కిషన్‌రావుకు ఆరె సంక్షేమ సంఘానికి సంబంధం లేదని చెట్టిపల్లి శివాజీ మాట్లాడడం పట్ల ఆయన మండిపడ్డారు. కిషన్‌రావుపై చేసిన వాఖ్యాలను ఆయన తీవ్రంగా ఖండించారు. కిషన్‌రావుకు బేషరత్తుగా క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. చెట్టిపల్లి శివాజీని ఆరె సంక్షేమ సంఘం నుండి భర్తరఫ్ చేయాలని గౌరవ స్టిరింగ్ కమిటి చైర్మన్‌కు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో మండల అధ్యక్షుడు సంపత్‌రావు, ప్రధాన కార్యదర్శి వన్నాల శివాజీ, హుజూరాబాద్ పట్టణ అధ్యక్షుడు భూసారపు విజయ్, నాయకులు హింగే నర్సింగారావు, వీరన్న, గుడ్ల బాపురావు, రామారావు, విజయ్, మణిదీప్ తదితరులు పాల్గొన్నారు.

## జాబితాపూర్ గ్రామంలో బతుకమ్మ సంబరాలు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

జగిత్యాల రూరల్ మండలం జాబితాపూర్ గ్రామ 2,3 వార్డుల్లో బతుకమ్మ సంబరాల్లో మహిళలు ఉత్సవంగా పాల్గొన్నారు. ఈ సంబరాల్లో కుల సంఘం పెద్ద మనుషులు మొగిలిపాల రమేష్, రాజశేఖర్, చిత్తారి వెంకటేష్, సంతోష్, సట్ట మనోజ్, మధు, గణేష్, మద్దికుంట రంజిత్, హరీష్, పొనిశెట్టి గణేష్, పెంట్ట నవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# దళితులకు వరం దళితబంధు

## - ఎమ్మెల్యే రమేష్‌బాబు

రుద్రంగి, ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్రంలో దళితులకు దళితబంధు పథకం వరంలాంటిదని, దళితుల అభ్యున్నతే ధ్యేయంగా ముఖ్యమంత్రి కేసీఆర్ దళితబంధు పథకాన్ని ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టారని వేములవాడ శాసన సభ్యులు చెన్నమనేని రమేష పేర్కొన్నారు. రుద్రంగి మండల కేంద్రంలో శనివారం దళితబంధు పథకం కింద రుద్రంగికి ఆరు యూనిట్లు మంజూరు కాగా వాటిలో మూడు యూనిట్లు కాదాసు లక్ష్మణ్ టైల్స్, రాగుట్ల నరేష్ సెంట్రింగ్, రాచర్ల రాధా ఫుట్‌వేర్‌లను అలాగే 5 లక్షల ఎస్‌డిఎఫ్ నిధులతో ఎస్‌సి కాలనీకి వాటర్ ప్లాంట్‌ను ఎమ్మెల్యే రమేష్‌బాబు జడ్పీ చైర్‌పర్సన్ అరుణ రాఘవరెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి దళిత కుటుంబానికి 10 లక్షల రూపాయలు దళితబంధు ద్వారా అందించడం సంతోషకరమన్నారు. రాబోయే రోజుల్లో మండలంలోని ప్రతి దళితునికి ఈ పథకం అందుతుందన్నారు. దీని ద్వారా ప్రతి దళిత కుటుంబం అభివృద్ధి కావాలని సూచించారు. నియోజకవర్గంలో మొదటి దశలో 100 యూనిట్లను పారదర్శకంగా ఎంపిక చేశామన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తర్వాత అభివృద్ధి కార్యక్రమాల్లో దళితబంధు ప్రత్యేకమన్నారు. సీఎం కేసీఆర్ 50 కోట్లతో 500 యూనిట్లను శాసన సభ్యులకు మంజూరు చేశారని వాటితో పారదర్శకంగా లబ్ధిదారులకు ఎంపిక చేస్తామన్నారు. మరో 500 యూనిట్ల మంజూరు చేసిన సీఎం కేసీఆర్‌కు ప్రత్యేక ధన్య వాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గంగం స్వరూప మహేష్, జడ్పీటీసీ గట్ల మీనయ్య, సర్పంచ్ ప్రభలత మనోహర్, ఎంపీటీసీలు మంచె లావణ్య రాజేశం, చెప్యాల రవళిక సంజీవ్, దేవస్థానం చైర్మన్ కొమిరె శంకర్, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు తిరుపతి, గ్రామశాఖ అధ్యక్షుడు కమలాకర్, తహసీల్దార్ భాస్కర్, ఎంపిడివో శంకర్‌తో పాటు బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పోటో గ్రఫీ వర్క్‌షాప్ వాల్‌పోస్టర్ అవిష్కరణ

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



సిరిసిల్ల జిల్లా ఫోటోఅండ్‌వీడియె గ్రాపర్స్ అసోసియెషన్ అధ్వర్యంలో నిర్వహించే ఫోటో గ్రఫి వర్క్ షాప్ స్పాట్ కాంపిటీషన్ 2022 పోస్టర్‌ను శనివారం మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ అవిష్కరించారు.ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ అధునిక ప్రపచంలో మానవుని నిత్య జీవితంలో పోట్ అనేది సర్వసాదరణమైపోయిందని అన్నారు. పోట్ జ్ఞపకాలను సజీవ సముదాయం అన్నారు.పోట్ అనేది ఎంతో మందిని చైతన్యం చేసి కొన్ని వేల పదాల సమూహం అన్నారు.అక్టోబర్ 31న లహరి పంక్షన్ హాల్ ఇండోర్ పోటో గ్రపి శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. నవంబర్ 1న భీముని మల్లరెడ్డిపేట అవుట్ పోటో గ్రఫీ శిక్షణ తరగతులు నిర్వహించడం ఎంతో మంది నూతన పోటోగ్రాపర్లుకు సృజనాత్మకతను తట్టి లేపే చక్కటి అవకాశం అన్నారు. ఈ కార్యక్రమంలో పోట్రో గ్రపర్ అసోసియెషన్ సభ్యులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి, ఎమ్మెల్యే ఈటెలను సన్మానించిన ఓబిసి మోర్చ జిల్లా అధ్యక్షులు

గోదావరిఖని, ప్రభాతవార్త.



హైదరాబాద్‌లో జరుగుతున్న భారతీయ జనతా పార్టీ ఓబిసి మోర్చా శిక్షణ శిబిరంలో శనివారం ముఖ్య అతిథులుగా పాల్గొన్న మాజీ మంత్రి, బిజెపి ఎమ్మెల్యే ఈటెల రాజేందర్‌ను, బిసి జాతీయ కార్పొరేషన్ మెంబర్ ఆచార్యకు ఓబిసి మోర్చ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు పిడుగు క్రిష్ణ శాలువాలు కప్పి, పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. ఆయన వెంట జిల్లా ప్రధాన కార్యదర్శి బాషబోయిన వాసు తదితరులున్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన జడ్పీటిసి

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :



కాల్వశ్రీ రాంపూర్ మండలం లోని పెగడపల్లి గ్రామంలో ఇటీవల ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో మరణించిన మూల వెంకటరామిరెడ్డి కుటుంబాన్ని శనివారం జడ్పీటిసి వంగల తిరుపతిరెడ్డి పరామర్శించి ప్రగాఢ సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు ఎంపీటీసీ సుంకం మల్లారెడ్డి,టిఆర్ఎస్ కార్యకర్తలు స్థానికులు పాల్గొన్నారు.

## యువ ఉద్యోగుల సాయం అభినందనీయం

వీర్నపల్లి, ప్రభాతవార్తః



ప్రభుత్వ ఉద్యోగాలకు పోటీ పడుతున్న అభ్యర్థులకు యువ ఉద్యోగుల సాయం అభినందనీయమని సర్పంచులు రవినాయక్, శ్రీనివాస్, కరుణ అన్నారు. వీర్నపల్లి మండలం గర్జనపల్లిలో 45 మందికి సమకూర్చిన జేఎల్ఎం స్టడీ మెటీరియల్‌ను శనివారం పంపిణీ చేశారు. పుస్తకాలను అందజేసిన జేఎల్ఎం ఆజ్మీరా సాయికిరణ్, కానిస్టేబుళ్ల కల్యాణ్, ప్రభాకర్‌లను అభినందించారు. భవిష్యత్తుల్లో సేవలను విస్తరిస్తామని యువ ఉద్యోగులు తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగాల సాధనతో తమ సాయానికి ఫలితాన్ని ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెరాస సీనియక్ నాయకులు దేవేందర్, రంజిత్, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## సద్దుల బతుకమ్మ

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:



మండలంలోని మోహన్‌రావుపేట,కల్లూర్ గ్రామాల్లో సద్దుల బతుకమ్మ పండగను అడపడుచులు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా అడపడుచులు 9రోజులుగా తిరొక్క పూలతో పూజిస్తారు.బోడ్డెమ్మను పెరించి ఐదు,లేదా తొమ్మతి చుట్లు తిరుగుతారు.మహిళలంత ఊరిలో ఒకే చోట చేరి అటపాటలతో ఊరేగింపుగా వెళ్ళి చెరువులో నిమజ్జనం చేస్తారు.

## ఘనంగా దుర్గాదేవి నిమజ్జనం

బీర్‌పూర్,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలం తుంగూర్ గ్రామంలో శనివారం దుర్గాదేవి నిమజ్జనం అట్ట హాసంగా జరిగింది.అమ్మవారి విగ్రహాన్ని గ్రామంలో ప్రధాన వీధుల్లో నుండి ఊరేగింపుగా దుర్గాదేవి నవరాత్రుల వ్యవస్థాపకుడు దుర్గాదేవి లార్డ్ చిత్రపటాన్ని ఊరే గించారు.ఈ కార్యక్రమంలో అలంకరించిన వేశాదారణలు రిటైర్డ్ ఎస్సై మల్లయ్య, చిన్నారి సందిక్ష అమ్మవారి రూపంలో గ్రామ ప్రజల ముందు అమ్మవారి నాట్యం చేస్తూ గ్రామ ప్రజలను సంతోష పరిచారు.ఇట్టి కార్యక్రమంలో పురోహితులు సంతోష్‌చారి, మధుచారి,గ్రామ సర్పంచ్ గుడిసె జితేంధర్,గ్రామ నాయకులు దోసారపు బుచ్చన్న గౌడ్,దుర్గాదేవి దీక్ష భక్తులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## గోదావరి అర్బన్ బ్యాంక్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

మంథని - ప్రభాతవార్త



మంథని పట్టణంలోని గోదావరి అర్బన్ బ్యాంకు ఆధ్వర్యలో శనివారం మంథని ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచిత రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. రక్తదానం చేసిన యువకులను మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రక్తదానంతో మరోకరికి ప్రాణదానం చేయవచ్చునని రక్తదానం చేస్తే ఆరోగ్యం కూడ బాగుంటుందన్నారు. అన్ని దానాల్లో కన్నా రక్తదానం గొప్పదన్నారు. ఈ సందర ్భంగా రక్తదానం చేసిన యువకులకు గోదావరి అర్బన్ బ్యాంకు ఆధ్వర్యంలో సర్టిఫికేట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మంథని మున్సిపల్ వైస్ చైర్మన్ ఆరెపెల్లి కుమార్, కౌన్సిలర్లు వికె రవి, గర్రెపల్లి సత్యనారాయణ, గోదావరి అర్బన్ బ్యాంకు మేనేజర్, సిబ్బంది పాల్గొన్నారు.

## వీఆర్ఏలకు నిత్యవసర సరకులు పంపిణీ

వీర్నపల్లి, ప్రభాతవార్తః



76 రోజులుగా రిలే నిరహార దీక్షలు చేస్తున్న వీఆర్ఏలకు శనివారం ఎంపీటీసీ అరుణ్‌కుమార్, ట్రాక్టర్ యూనియన్ సమకూర్చిన నిత్యవసర సరకులు వీర్నపల్లి మండల కేంద్రంలో శనివారం పంపిణీ చేశారు. ప్రభుత్వ నిర్ణయంతో వీఆర్ఏల కుటుంబాలు వీధిన పడ్డాయని ఆరోపించారు. రెవెన్యూశాఖలో సహాయకులు పాత్ర గొప్పదని చెప్పి ప్రస్తుతం వారి సమస్యలను ప్రభుత్వం గాలికి వదిలేసిందని అన్నారు. చిన్న ఉద్యోగులపై కఠినంగా వ్యవహరించవద్దని సూచించారు. వెంటనే వీఆర్ఏల న్యాయబద్ధమైన డిమాండ్లు పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాక్టర్ యూనియన్ అధ్యక్షుడు పేరం ప్రశాంత్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రశాంత్, నాయకులు తిరుపతి, మనోజ్, రాజు, రవి, ప్రవీణ్, సతీష్, వినోద్, మహేష్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## వాల్మీకి జయంతిని బహిష్కరించండి

ఎలిగేడు,ప్రభాతవార్త :



బోయ వాల్మీకి కలుస్థులను ఎస్టీ జాబితాలో చేస్తానని మాట ఇచ్చి తప్పిన ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు ఎనిమిది సంవత్సరాల నుండి మాట నిలబెట్టుకోనందుకు నిరసనగా 9న అధికారికంగా జరిగే బోయ వాల్మీకి జయంతి వేడుకల్ని బహిష్కరిస్తామని ఉమ్మడి జిల్లా బోయ వాల్మీకి సంఘం అధ్యక్షుడు గుడుగుల మహేందర్ అన్నారు. శనివారం ఎలిగేడులో విలేకరులతో మాట్లాడుతూ చెల్లప్ప కమిషన్ వేసి వాల్మీకి కులస్థులకు జనాభా నిష్పత్తి ప్రకారం పదిశాతం పెంచుతామని హామీ ఇచ్చి గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్లు పెంచి బోయలకు అన్యాయం చేశాడు అన్నారు.రామాయణాన్ని రాసిన మహాపురుషుడు వాల్మీకి కులస్థులకు న్యాయం జరిగే వరకూ పోరాటం చేస్తామన్నారు. వాల్మీకి బోయ ఐక్య కార్యచరణ కమిటీ ఆదేశాల మేరకు జిల్లా కార్యాలయం జరిపే వాల్మీకి జయంతి వేడుకల్ని వెళ్లకుండా నల్ల బ్యాడ్జీల పెట్టి నిరసన తెలియజేస్తామన్నారు. ఈ సమావేశంలో నాయకులు భూకల సారయ్య, బలంతుల ఎల్లప్ప,ముతుకుల మల్లేశం, భూమయ్య, భూకల శ్రీకాంత్, రాజేశం,వెంకన్న, కుమార్‌లు పాల్గొన్నారు.

# అండలమ్మకు ఒడిబియ్యం



**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:** శ్రీలక్ష్మి వేంకటేశ్వర బ్రహోత్సవాలలో భాగంగా శనివారం మహిళలలు పెద్ద ఎత్తున్న అండలమ్మకు ఒడి బియ్యం సమర్పించారు. ఉదయం 7గంటలకు హోమం నిర్వహించారు. 8గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు ఒడి బియ్యం సమర్పించారు. రాత్రి 8.30గంటలకు పొన్న వాహనంపై స్వామి వారిని ఊరేగిచ్చారు.

పట్టు వస్త్రాలు సమర్పించిన పద్మశాలిలు..: పద్మశాలి ఇంటి అడపడుచుగా భావించే పద్మావతి అమ్మవారికి పట్టు వస్త్రాలను మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ, పద్మశాలి సంఘం అధ్యక్షుడు గోలి వెంకటరమణ చేతుల మీదుగా ఒడి బియ్యం సమర్పించారు. తిరుమల తిరుపతి దేవస్థానం బ్రహోత్సవాల్లో పద్మశాలి తరుపున పద్మావతి అమ్మవారికి ఒడిబియ్యం పట్టు వస్త్రలు సమర్పించే అనవాయితి సిరిసిల్లలో కొనసాగిస్తున్నారు. వందల చరిత్ర గల శ్రీశాల లక్ష్మి వెంకటేశ్వర స్వామి బ్రహోత్సవాలలో భక్తులందూరు భక్తి శ్రద్దలతో పాల్గొని విజయవంతం చేయాలని బ్రహోత్సవాల ఏర్పాట్లు భాగంగా పురపాలక సంఘం నుండి చేపట్టవలసిన అన్ని చర్యలు చేపట్టడం జరిగిందని మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిపిటిడిసి చైర్మన్ గుడూరి ప్రవిణ్, పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు లగిశెట్టి శ్రీనివాస్, కౌన్సిలర్ పత్తిపాక పద్మ, గుడ్ల శ్రీనివాస్, గెంట్యాల శ్రీనివాస్, టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు బొల్లి రాంమెహన్, యువజన విభాగం అధ్యక్షుడు పూర్ణచందర్, విఠల్‌రెడ్డి, అలయ ఈవో మారుతి రావు తదితరులు పాల్గొన్నారు.

# లలితమాత నామ జపంతో మారుమోగిన పొలాస ఆలయం

– లోక సుభిక్షం కోసం చండీహోమం – 629 రోజులపాటు అమ్మవారి పారాయణం



**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :** లోక సుభిక్షం కోసం చండీహోమం నిర్వహిస్తారని బ్రహ్మశ్రీ తిగుళ్ల విషు శర్మ అన్నారు. జగిత్యాల రూరల్ మండలం పొలాసలోని 108 శ్రీచక్ర సహిత లలితామాత దేవాలయం నిర్మాణం త్వరగా కావాలనే దృడ సంకల్పంతో గత ఏడాది తేది 2021 జనవరి 18 నుండి 2022 అక్టోబర్ 8 వరకు 628 రోజులపాటు ఆన్‌లైన్‌లో 4 గ్రూపుల ద్వారా 500 మంది భక్తులచే ప్రతి రోజు ఒక నామము చొప్పున శ్రీ లలితా సహస్రనామములోని 629 నామం(ఓంత్రిదశేశ్వరియై నమః)పూర్తి చేసుకుంటున్న సందర్భంగా శనివారం ఏక కుండాత్మక చండీ హోమము బ్రహ్మశ్రీ తిగుళ్ల విషు శర్మ ఆధ్వర్యంలో బ్రహ్మనోత్తములు నిర్వహించారు. ఆలయ ఫౌండరీ ట్రస్ట్ చైర్మన్ చెల్లం స్వరూప సత్తయ్య దంపతుల ఆలయ ప్రాంగణంలో అందంగా అలంకరించిన అమ్మవారికి



ప్రత్యేక పూజలు చేసిన అనంతరం చెల్లం స్వరూప, వుటూరి శ్రీనాథ్, శంకరయ్య, శ్రీనివాస్ దంపతులచే చండీ హోమం నిర్వహించారు. భగవత్ బంధువులందరూ కుటుంబ సమేతంగా పాల్గొని శ్రీ లలితా మాతను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. సంకల్పం నెరవేరాలని, త్వరలోనే ఆలయ నిర్మాణం పూర్తి స్థాయిలో పనులు జరిగి అమ్మవారి ప్రతిష్ట జరుగాలని విషుశర్మ ఆకాంక్షించారు. ఉదయం నుండి సాయంత్రం వరకు జరిగిన హోమాన్ని బ్రహ్మోత్తములు శాస్త్రోక్తంగా నిర్వహించారు. మహిళలు, భక్తులు సహస్రనామ పారాయణంతో ఆలయ ప్రాంగణమంతా లలితామాత నామజపంతో మారుమోగింది. కార్యక్రమానికి హాజరైన మహిళలు, భక్తులు, ఆలయ ఫౌండర్ ట్రస్టీ చైర్మన్ చెల్లం స్వరూపకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పాంపట్టి రవీంధర్, నాగేంధర్, శ్రీనివాస్, పెద్ది అశ్విని, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# హుజురాబాద్ నియోజక వర్గానికి కొత్త ఊపిరి బల్మూరి వెంకట్

- ప్రతీ సమస్యపై స్పందించే గుణం - ప్రజలకు నేనున్నాను అనే భరోస





**ప్రభాతవార్త, ఇల్లందకుంట:** ఇల్లందకుంట మండలంలోని హుజురాబాద్ నియోజక వర్గానికి కొత్త ఊపిరిగా ప్రజలకు బల్మూరి వెంకట్ కనబడుతున్నాడనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. ప్రతీ సమస్యపై స్పందించే గుణం, ప్రజలకు నేనున్నాను అనే భరోసాను ఇవ్వడం, అతన్ని ప్రజలకు మరింత దగ్గరకు చేశాయని మేధావి వర్గం భావిస్తుంది. మొన్నటి బైఎలక్షన్‌లో హుజురాబాద్ నియోజకవర్గానికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసినప్పటి నుండి నేటి వరకు ప్రజలతో మమేకమై వారి కష్ట సుఖాలను పంచుకుంటూ గ్రామ గ్రామాన తిరుగుతూ కాంగ్రెస్ పార్టీని ప్రజలకు మరింత దగ్గర చేసి బలమైన నాయకుడుగా ఎదిగాడని కాంగ్రెస్ శ్రేణులు అంటున్నారు. హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్‌గా బల్మూరి బాధ్యతలను చేపట్టి సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా ఇల్లందకుంట మండలంలోని కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ బల్మూరి వెంకట్ హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ రైతుల పక్షాన, కార్మికుల పక్షాన, పేద బడుగు బలహీన వర్గాలకు అండాగా ఉంటూ, ప్రజల ప్రతీ సమస్యపై స్పందిస్తూ, మీకు అండగా నేను ఉన్నాను అనే భరోసాను కల్పిస్తూ, ప్రజల మన్ననలను పొంద గలిగాడన్నారు. అలాగే ప్రతీ కార్యకర్తకు అందుబాటులో ఉంటూ వారిలో నూతనోత్సాహం నింపుతూ వచ్చే సాధారణ ఎన్నికలలో గెలుపు దిశగా అడుగులు వేస్తూ హుజురాబాద్ గడ్డపైన కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయడమే ధ్యేయంగా పనిచేయడం హర్షనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వంగ రామకృష్ణ, మంకు ఐలయ్య, గూడెపు ఓదెలు, మదన్‌రావు, మర్రి వీరారెడ్డి, అరెల్లి రమేష్, భాగం సాయి, మేకల సురేష్, జెలేందర్‌రెడ్డి, పసునూటి శ్రీకాంత్, యూత్ కాంగ్రెస్ నాయకులు మారెపల్లి వంశీ, పెద్ది శివ, వలసాని సుమన్, నేరెళ్ల సందీప్, భోగం శ్యామ్, గుండారపు సాయి కుమార్, ఎన్ఎస్‌యూఐ నాయకులు దంసాని కిరణ్, చలతల మధు, బుర్ర శరత్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## వీఆర్ఏల సమస్యలు వెంటనే పరిష్కరించాలని రాస్తారోకో



**ఓదెల, ప్రభాత వార్త:** ఓదెల మండల కేంద్రంలో వీఆర్ఏల నిరవధిక సమ్మె నేటికి 76వ రోజుకు చేరుకుంది. వీఆర్ఏల సమస్యలు ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని శనివారం రాస్తారోకో చేశారు. పోత్కపల్లి పోలీసులకు సమాచారం తెలువగా వెంటనే వచ్చి ఏఎస్ఐ రయజ్ పోలీస్ సిబ్బందితో రాస్తారోకో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వీఆర్ఏ సంఘం మండల ప్రధాన కార్యదర్శి తాళ్ళపల్లి రాజు మాట్లాడుతూ.... తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రగతి భవన్‌లో స్వయంగా సిఎం కేసీఆర్ మాట్లాడుతూ వీఆర్ఏలకు పలు హామీలు ఇచ్చారు. ఈ మేరకు పే స్కేల్ అమలు, వారసత్వ ఉద్యోగాలను అమలు చేయాలని తెలిపారు. అలాగే సీనియార్టి ప్రకారం ప్రమోషన్లు కల్పించాలని, ప్రభుత్వ విధానాల వల్ల అమరులైన వీఆర్ఏల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని, అలాగే కుటుంబంలో వారికి ఉద్యోగం ఇవ్వాలని శనివారం రాస్తారోకో కార్యక్రమాన్ని నిర్వహించమన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏల సంఘం మండల ప్రధాన కార్యదర్శి తాళ్ళపల్లి రాజు, రపెల్లి శ్రీనివాస్, పోతుల స్వామి, అన్వర్, రాజ్‌కుమార్, భాస్కర్, మహేష్, రాములు, శ్రీనివాస్, సురేందర్, లక్ష్మణ్, సారయ్య, వీర స్వామి, కవిత తదితర వీఆర్ఏలు పాల్గొన్నారు.

# రాజన్న ఆలయంలో భక్తుల రద్దీ



**వేములవాడ, ప్రభాతవార్త :** వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామి ఆలయం శనివారం భక్తులతో కిక్కిరిసిపోయింది. ఉదయం నుండి భక్తులు స్వామివారి దర్శనానికి క్యూలైన్లలో బారులు తీరారు. భక్తుల రద్దీతో ఆలయ పరిసరాలన్నీ జనసంద్రంగా మారాయి. భక్తులు మొక్కులు చెల్లించుకుని క్యూలైన్ల ద్వారా స్వామివారిని దర్శించుకున్నారు. సెలవుదినం కావడంతో భక్తుల రద్దీ పెరిగింది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

# వృధాగా పోతున్న మానేరు నీరు



**ముస్తాబాద్, ప్రభాతవార్త :** మండలంలోని మానేరు కెనాల్ డి19 వద్ద తూము షట్టర్‌ను గుర్తుతెలియని వ్యక్తులు పైకెత్తడంతో అరగంటపాటు నీరు ప్రధాన రహదారిపై వృధాగా పోయింది. ఈ సంఘటనపై ఆ ప్రాంత రైతులు స్పందిస్తూ ప్రధాన కాలువలో నాచు, చెత్త, తుంగతో నిండిపోవడంతో పిల్ల కాలువగుండా నీటి ప్రవాహం చివర ఆయకట్టుకు అందక కొందరి పొలాలకు నీరు సరిపోకపోవడంతో ఈ పని చేసి ఉంటారని మేము భావిస్తున్నామని రైతులు ఆరోపించారు. అధికారులు తక్షణమే తగు చర్యలు తీసుకొని కాలువలోని నాచు, చెత్త, తుంగను తొలగించి చివరి ఆయకట్టు వరకు నీరందించాలని కోరారు. నీరు వృధాగా పోతుందని సమాచారం అందుకున్న సంబంధిత అధికారులు తూము షట్టర్‌ను కాస్త దించడంతో మానేరు నీరు వృధా కావటం ఆగిపోయింది.

## టెక్స్‌టైల్ పార్క్‌లో స్వీట్ల పంపిణీ చేసి కార్మికుల సంబరాలు

- సబ్సీడీ కోసం పోరాటం చేసిన సిఐటియు నాయకులకు శాలువాతో సన్మానం

**తంగళపలి, ప్రభాతవార్త :** 10 శాతం యారన్ సబ్సీడీ విడుదల పట్ల కార్మికులు సంబరాలు చేసుకున్నారు. ఇందుకు కృషిచేసిన మంత్రి కేటిఆర్, పవర్లూమ్ అండ్ టెక్స్‌టైల్ కార్పోరేషన్ చైర్మన్ గూడూరి ప్రవీణ్‌లకు టెస్కో, చేనేత జౌళిశాఖ అధికారులకు సిబ్బందికి తంగళపల్లి మండలంలోని టెక్స్‌టైల్ పార్కు కార్మికులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2020-2021 సంవత్సరానికి సంబంధించిన యారన్ సబ్సీడీని కూడా తొందరగా కార్మికులకు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని మంత్రి కేటిఆర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో టెక్స్‌టైల్ పార్కు పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు కూచన శంకర్, పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు మూషం రమేష్, జిల్లా అధ్యక్షులు కోడం రమణ, సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎగమంటి ఎల్లారెడ్డి, టెక్స్‌టైల్ పార్కు వర్కర్స్ యూనియన్ నాయకులు ఆడెపు శుభశేఖర్, జెల్ల సదానందం, ఆడెపు రవి, అక ౯ల శ్రీనివాస్, రాజమల్లు, రంగయ్య, శేఖర్, శ్రీనివాస్, ఆంజనేయులు, అంబదాస్, శ్రీకాంత్, వేణు, సంపత్, నరేష్ పాల్గొన్నారు.



# 8 ఏళ్ల పాలనలో రాష్ట్రం అప్పుల పాలు

**- సీఎం కెసిఆర్ చెప్పేదొకటి చేసేదొకటి**

**- ముందుగా రాష్ట్రంలోని విద్య, వైద్య, రైతాంగ సమస్యలు తీర్చండి.**

**- బిజెపి నాయకులు మర్రిపెల్లి సత్యమ్**




**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** విద్య,వైద్యం,రైతులే ఎజెండాగా కెసిఆర్ జాతీయ రాజకీయాల్లోకి రావడాన్ని టిఆర్ఎస్ పార్టీ బిఆర్ఎస్ పార్టీగా రూపాంతరం చెందడాన్ని స్వాగతిస్తున్నామని,కానీ తెలంగాణలో అధికారం చేపట్టిన ఎనిమిదేళ్లుగా పై మూడు రంగాలకు ఏమి చేశారో ముందుగా తెలంగాణ ప్రజలకు చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్ డిమాండ్ చేశారు.ఎనిమిదేళ్లుగా తెలంగాణలో వ్యవసాయ ప్రణాళిక లేదని తెలంగాణలోని అన్ని నియోజకవర్గాల్లో లక్ష ఎకరాలకు సాగునీరు ఇస్తామని రాష్ట్ర రైతాంగానికి సరిపడా 26 లక్షల టన్నుల ఉచిత ఎరువులు పంపిణీ చేస్తామని ఏకకాలంలో లక్ష రూపాయల రుణమాఫీ చేస్తామని గిరిజన రైతులు సాగుచేసుకుంటున్న పోడు భూములకు పట్టాలిస్తామని రెండవ విడతలో వచ్చిన 12 లక్షల సాదాబైనామా దరఖాస్తులను క్రమబద్ధీకరిస్తామని చెప్పి ఇంతవరకు ఒక్కటి కూడా అమలుచేయలేదని అన్నారు.కేవలం రైతుబంధు,రైతుభీమా పేరిట గతంలో ఇచ్చిన వ్యవసాయ ఉత్పాదకాల ఎంఇదా ఇచ్చిన రాయితీలన్ని ఎత్తివేసి రైతులకు అన్యాయం చేసిందని అన్నారు. అంతేకాకుండా ధరణి వల్ల భూములపై హక్కులు కోల్పోయిన రైతులు తెలంగాణలో ఆత్మహత్య చేసుకుంటే చిల్లిగవ్వ నష్టపరిహారం ఇవ్వకుండా పక్క రాష్ట్రాల రైతులకు ఇచ్చి తెలంగాణ రైతులను వంచించారని అన్నారు.ప్రతి మండలానికి 30 పడకల ఆసుపత్రి ప్రతి నియోజకవర్గ కేంద్రంలో 100 పడకల ఆసుపత్రి ప్రతి జిల్లా కేంద్రంలో ఎయిమ్స్ తరహాలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మిస్తామని చెప్పి ఎందుకు అమలు చేయలేదని ప్రభుత్వ ఆసుపత్రిలో కనీసం వసతులు లేక ప్రసవానికి వచ్చిన మహిళ బాత్రూంలో ప్రసవించిన సంఘటన సిరిసిల్ల నియెజకవర్గంలో జరిగింది గుర్తుచేసుకోవాలని అన్నారు.అంతే కాకుండా రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నంలో కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేసి నేలపై పడుకోబెట్టారని అందులో ఆపరేషన్ వికటించి నలుగురు మహిళలు చనిపోయి వారి కుటుంబాలు చిన్నాభిన్నం అయ్యాయని సూర్యాపేట జిల్లాలో ప్రసవానికి వచ్చిన మహిళలను కాళ్లతో తొక్కుతూ మొగుని పక్కలో పడుకున్నప్పుడు తెలియదా అంటూ దుర్భాశలాడడం,వరంగల్ ఆసుపత్రిలో వసతులు లేక రోగిని ఎలుకలు కొరికితే తీవ్ర రక్తస్రావంతో చనిపోయాడని జగిత్యాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఆపరేషన్ చేసి ప్రసవం చేసి కాటన్ కడుపులో ఉండగానే కుట్లు వేయడం ఇదేనా దేశంలో అత్యున్నత వైద్య విధానం అని ప్రశ్నించారు.విద్యారంగంలో కెజి టూ పిజి ఉచిత విద్య అంటూ నమ్మబలికి హైదరాబాద్‌లో ఉండే ముఖ్యమంత్రి మనుమడు ఎలాంటి సన్నబియ్యం తింటున్నాడో అలాంటి భోజనం అన్ని ప్రభుత్వ,సంక్షేమ పాఠశాలల్లో అందిస్తున్నామని గర్వంగా చెప్పుకునే ప్రభుత్వం విద్యార్థులకు పురుగుల అన్నం నీళ్ల చారు పెడుతుంటే కలుషిత ఆహారం తిని వేలాది మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారని పదుల సంఖ్యలో చనిపోయారని కనీస వసతులు లేక రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం కస్తూరిభా పాఠశాలలో విద్యార్థినులు పీరియడ్స్‌తో ఉన్నామని నీటివసతి కోసం రోడ్డెక్కి ధర్నా చేయాల్సి వచ్చిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.పాములు,తెళ్ల లాంటి విషపురుగుల కాటుకు బలైనా విద్యార్థులు ఉన్నారని అన్నారు.రాష్ట్రంలో సవాలక్ష సమస్యలుండగా పరిష్కరింప చేతకాక జాతీయ రాజకీయాల్లో చేరి దేశప్రజలకు ఏమి సందేశం ఇవ్వాలనుకుంటున్నారో సమాధానం చెప్పాలన్నారు.కాళేశ్వరం ప్రాజెక్టు,మిషన్ భగీరథలో అక్రమంగా కమీషన్ల రూపంలో దండుకున్న ప్రజల సొమ్ముతో దేశ రాజకీయాలు నడుపుతా అనుకోవడం కన్నతల్లికి అన్నం పెట్టనోడు పిన్నతల్లికి బంగారు గాజులు చేయిస్తా అన్న చందంగా ఉందని ఎద్దేవా చేశారు.ఈ సమావేశంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి రాగిల్ల సత్యనారాయణ,దర్మపురి నియోజకవర్గ కన్వీనర్ కస్తూరి సత్యమ్,బిజెపి నాయకులు జున్ను రాజేందర్, సిరికొండ రాజు, చెక్కపల్లి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా 51వ జోనల్ మైన్స్ రెస్క్యూ పోటీలు

**- సింగరేణి ఆర్జీ 2 జిఎం ఎ.మనోహర్**

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** 51వ జోనల్ మైన్స్ రెస్క్యూ పోటీలు అట్టహాసంగా జరుగుతాయని సింగరేణి ఆర్జీ 2 జిఎం ఎ.మనోహర్ అన్నారు. ఈ మేరకు శనివారం మీడియా ప్రతినిధులతో ఆయన ఆర్జీ 2 రెస్క్యూ స్టేషన్‌లో సమావేశం నిర్వహించారు. అక్టోబర్ 11, 12 తేదీలలో నిర్వహించనున్న పోటీలలో సింరగేణి వ్యాప్తంగా 6 టీములు పాలొంటాయని తెలిపారు. ఇందులో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారిలో 16 మందిని ఎంపిక చేసి నవంబర్ 14 నుంచి 18వ తేదీ వరకు రాజస్థాన్, దరిబా మెటల్ మైన్స్‌లో జరుగనున్న ఆల్ ఇండియా స్థాయి రెస్క్యూ పోటీలకు పంపించడం జరుగుతుందని తెలిపారు. ఈ పోటీలకు ముఖ్య అతిథులుగా సంస్థ చైర్మన్ మెనేజింగ్ డైరెక్టర్ ఎన్.శ్రీధర్, సంస్థ డైరెక్టర్లు ఎస్.చంద్రశేఖర్, ఎన్.బలారం, డి.సత్యనారాయణ, డిడిఎంఎస్ అధికారులు పాల్గొంటారని తెలిపారు. అలాగే కార్పొరేట్ స్థాయి జిఎంలు, యూనియన్ ప్రతినిధులు హాజరుకానున్నారని తెలిపారు. ఈ పోటీలకు డిడిఎంఎస్ అధికారులు న్యాయ నిర్ణేతలుగా వ్యవహరిస్తారని తెలిపారు. పోటీలలో భాగంగా జిడికె 7 ఎల్ఇపి భూగర్భ గనిలో, మైన్స్ రెస్క్యూ స్టేషన్‌లో అభ్యర్థులకు పోటీలు జరుగు విధానాలను ఈ సందర్భంగా ఆయన వివరించార. సమావేశంలో ఎస్ఓటూజిఎం ఎస్. సాంబయ్య, డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి జి.రాజేంద్ర ప్రసాద్, రెస్క్యూ స్టేషన్



సూపరింటెండెంట్ మాదవ రావు, సీనియర్ పర్సనల్ అధికారి శ్రీనివాస్, రెస్క్యూ ఇన్‌స్పెక్టర్ భాస్కర్ రెడ్డి, మీడియా ప్రతినిధులు ఉన్నారు.

# దళితుల అభ్యున్నతి కోసం దళితబంధును ఆవిష్కరించిన ముఖ్యమంత్రి కేసీఆర్

**- ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్‌బాబు**

వేములవాడ, ప్రభాతవార్త :దళితుల అభ్యున్నతే ధ్యేయంగా ముఖ్యమంత్రి కేసీఆర్ దళితబంధు పథకాన్ని ఆవిష్కరించారని వేములవాడ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్‌బాబు అన్నారు. వేములవాడ నియోజకవర్గంలో మొదటి దశలో 10 కోట్లతో 100 స్కీముల్లో భాగంగా వేములవాడ తిప్పాపూర్ కేంద్రంలో మమత గార్మెంట్స్ అండ్ టైలర్ మరియు నక్షత్ర సెంట్రింగ్ వర్క్స్ యూనిట్‌లను ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్‌బాబు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మొదటి దశలో 100 యూనిట్లను పారదర్శకంగా ఎంపిక చేశామన్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చాక చేసిన అభివృద్ధి కార్యక్రమాల్లో దళితబంధు ప్రత్యేకమని, దళితుల కుటుంబాల్లో ఆర్థిక స్వావలంబనకు ఈ పథకం ఎంతో కృషిచేస్తుందన్నారు. సీఎం కేసీఆర్ 50 కోట్లతో 500 యూనిట్లను శాసన సభ్యులకు మంజూరు చేశారని వాటితో పారదర్శకంగా లబ్ధిదారులను ఎంపిక చేస్తామన్నారు. మరో 500 యూనిట్లను మంజూరు చేసిన సీఎం కేసీఆర్ మనందరికి తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి రాజు, అర్బన్ ఎంపిపి బూర వజ్రమ్మ, స్థానిక కౌన్సిలర్ కందుల శ్రీలత క్రాంతి, గౌరవ కౌన్సిలర్లు, పట్టణ అధ్యక్షులు పుల్కం రాజు, నాయకులు గడ్డం హన్మాండ్లు, పొలాస నరేందర్ తదితరులు పాల్గొన్నారు.





## నేటి నుండి యోగా శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

**- జమ్మికుంటలో ప్రజా ఆరోగ్య యోగ శాంతియుత ర్యాలీ**



**జమ్మికుంట, ప్రభాత వార్త:** నేటి నుండి జమ్మికుంట పట్టణంలోని వర్తక సంఘం భవనంలో ప్రముఖ యోగ గురువు విశ్వనాథ్ గురూజీ ఆధ్వర్యంలో 106వ యోగా శిబిరం ప్రారంభం అవుతుందని యోగా శిక్షణ శిబిరం నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా యోగా గురువు విశ్వనాథ్ గురూజీ మాట్లాడుతూ... ఈ యోగా శిక్షణలో ముఖ్యంగా ఆయుర్వేద మూలికలతో తయారు చేసిన పోడులతో శంఖు ప్రక్షాళన కార్యక్రమం ఉంటుందని ఇది శారీరక మానసిక ఆరోగ్యానికి చాలా దోహదపడుతుందని అన్నారు. దీంతో జీర్ణ విసర్జక నాడి అవయవ హార్మోన్ల వ్యవస్థలు మెరుగుపడతాయని రక్తం శుద్ధి జరిగి మెదడు పనితీరు మెరుగుపడుతుందని తెలిపారు. యోగా ద్వారా సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చని వారన్నారు. ఈ శిక్షణ ఎనిమిది రోజుల పాటు కొనసాగుతుందని, ప్రజలు యోగా శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. యోగా చేయండి ఆరోగ్యంగా ఉండండి, ఆరోగ్యమే మహాభాగ్యం, మీ ఆరోగ్యం మీ చేతుల్లో ఉంది అంటూ యోగా గురువు విశ్వనాథ్ గురూజీ ఆధ్వర్యంలో స్థానిక వర్తక సంఘం భవనం నుండి భారీ ర్యాలీ గాంధీ చౌక్ బస్టాండ్ ప్రధాన వీధుల గుండి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాతాజీ సుజాత, యోగా శిక్షకులు, యోగా నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## రంగు మార్చినంతమాత్రాన ఊసరవెల్లి రూపం మారదు

**- బిఆర్ఎస్ ఎప్పటికి బిజెపికి పోటికాదు - బిజెపి జిల్లా అధికార ప్రతినిధి భూమి రమణ**



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** రంగుమార్చే ఊసరవెల్లి ఎప్పటికి ఊసరవెల్లి గానే ఉంటుందని గద్దెనెక్కే అదృష్టము రాదని,బిఆర్ఎస్ ఎప్పటికి బిజెపికి పోటికాదని బిజెపి జగిత్యాల జిల్లా అధికార ప్రతినిధి భూమి రమణ అన్నారు.శనివారం ఆయన విడుదల చేసిన ప్రకటనలో శుక్రవారం మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ తెరాసను బిఆర్ఎస్‌గా మార్చడంతో బిజెపికి దేశంలో పోటీగా పేర్కొనడం విడ్డూరంగా ఉందన్నారు.తెలుగు రాష్ట్రంలోని ప్రజలు కలిసివుంటే చూడలేని తెరాస ఏ విధంగా దేశ రాజకీయాల్లోకి పోతుందని రమణ అన్నారు.తెలంగాణలో అనేక అరాచకాలు జరుగుతున్నాయని స్పందించని తెరాస ప్రభుత్వం ఇక దేశాన్ని దోచుకోవడానికి పోతున్నారని ఆరోపించారు.రాబోయే ఎన్నికల్లో తెరాస ఓడిందన్న భయంతో బిఆర్ఎస్‌గా మార్చినంత మాత్రానా బిజెపికి వచ్చిన నష్టం లేదని రమణ ఆరోపించారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ఠాకూర్ పవన్ సింగ్,గోలి మల్లారెడ్డి,దివాకర్,రమణ,జున్ను రాజేంధర్‌లు ఉన్నారు.

## మునుగోడులో టీఆర్ఎస్ పార్టీ దళిత సంఘాల నాయకుల ప్రచారం

**తిమ్మాపూర్, ప్రభాతవార్త :** మునుగోడు అసెంబ్లీ ఉప ఎన్నికల్లో ప్రచారం నిర్వహించేందుకు టీఆర్ఎస్ అధినేత సీఎం కేసీఆర్ జిల్లాకు చెందిన రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్మన్, ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్ కి చందూరు మండలం లోని పాముల, తమ్మిరెడ్డిగుడెం, జోగిగుడెం గ్రామాలకు ప్రచార బాధ్యతలు అప్పగించగా నేడు ఎమ్మెల్యే ఆదేశానుసారం మునుగోడు నియోజకవర్గం టీఆర్ఎస్ పార్టీ అభ్యర్థికి మద్దతుగా తిమ్మాపూర్ మండలం టీఆర్ఎస్ పార్టీ దళిత సంఘం నాయకులు పలు గ్రామాల్లో ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అందరూ ప్రతి ఇంటికి వెళ్తూ టీఆర్ఎస్ చేస్తున్న అభివృద్ధి పనులు, సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ కారు గుర్తుకే ఓటు వేయాలని అభ్యర్థించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల నాయకులు వంతడుపుల సంపత్, కోయడ మురళి, దుర్గం అశోక్, పారునంది జలపతి, కొమ్ము సంపత్, గోదారి సంతోష్, దప్పు తిరుపతి, దుర్గం అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.

